# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 291

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శుక్రవారం 25, ఏప్రిల్ 2025


## ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన సత్తు మల్లేష్

జపాన్ పర్యటనను విజయవంతంగా ముగించుకొని రాష్ట్రం కోసం భారీ పెట్టుబడులు తీసుకొని హైదరాబాద్‌కు తిరిగి వచ్చిన రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిని శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు.






## భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు
- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి

3

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు.



## ఉగ్రదాడులకు నిరసనగా కొవ్వొత్తుల ప్రదర్శన

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడులను నిరసిస్తూ కాపువాడ మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో గురువారం రాత్రి కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దాడిలో మరణించిన వారికి నివాళులు అర్పించి సంతాపం ప్రకటించారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఉగ్రవాదాన్ని తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బొమ్మరాతి రాంచంద్రం, ఆకుల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.







## ముదిరిన వివాదం

- ఆవకాయ్ తనిఖీలపై అనుమానాలు
- సంబంధం లేని ఉద్యోగులకు బాధ్యతలు
- సిబ్బందితో దురుసు ప్రవర్తన
- సీపీకి ఫిర్యాదు చేయనున్న ఫణిత

**జిల్లా కలెక్టర్ మహిళ...అడిషినల్ కలెక్టర్ మహిళ...మున్సిపల్ కమిషనర్ మహిళ.... అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మహిళ... విదేశాల నుంచి తిరిగి వచ్చి సొంతంగా బిజినెస్ నడుపుతున్నదీ మహిళనే... మహిళా సాధికారత గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్న తరుణంలో ఒక మహిళ స్వంతంగా నిర్వహిస్తున్న ఒక చిన్న హెూటల్ (టిఫిన్ సెంటర్ మాత్రమే) పై ఫైవ్ స్టార్ హెూటల్ పై దాడి జరిగితే కూడా పాల్గొననంత మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేసి రెండు గంటలు నానాభీభత్సం సృష్టించి చివరకు ఎందుకు తనిఖీ చేశారో ... పరిశీలించిందేంటీ.. పరీక్షలకు పంపించిందేమీటో కూడా తేల్చకుండా సైలెంట్ గా నిష్క్రమించారు. అంతేనా హెూటల్ సిబ్బందిపై ఒక ఉద్యోగి అనుచిత పదజాలం ఉపయోగిస్తూ నెట్టివేసిన నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం తీరుపై పోలీస్ కమిషనర్ కు టిఫిన్ సెంటర్ యజమానురాలు మునిపల్లి ఫణీత ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది.**

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

2

నగరంలో చురుకైన సామాజిక కార్యకర్తగా మునిపల్లి ఫణీతకి మంచి పేరున్నది. కరోనా సమయంలో ఆమె అందించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. అనేక అవార్డులు కూడా అందుకున్నారు. ఒకవైపు వ్యాపారం.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిత్యం పాల్గొనే ఫణిత నగరంలోని భగత్ నగర్ చౌరస్తా వద్ద అవకాయ్ టిఫిన్ సెంటర్ పేరిట హెూటల్ నిర్వహిస్తున్నారు. ఈ టిఫిన్ సెంటర్ పై గతంలోనే రెండుసార్లు మున్సిపల్ యంత్రాంగం దాడులు నిర్వహించి ఆక్రమణలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేసింది. వివాదం సద్దుమణగక ముందే వారం క్రితం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సువార్త ఆధ్వర్యంలో నాలుగు వాహనాల్లో 20కి పైగా అధికారులు, సిబ్బంది ఆవకాయ్ టిఫిన్ సెంటర్ ముందు ప్రత్యక్షమయ్యారు. కిచెన్ కూడా లేని ఆ టిఫిన్ సెంటర్ వద్ద కేవలం అమ్మకాలు మాత్రమే జరుగుతాయి. అయినా మున్సిపల్ యంత్రాంగం లోపల నానా హంగామా సృష్టించారు.అదేంటీ.. ఇదేంటీ.. ఇలా ఎందుకు ఉన్నది.. అలా ఉండకూడదు కదా..అంటూ ఒకింత గందరగోళమే సృష్టించారు. మెయిన్ చౌరస్తా వద్ద ఒక చిన్న టిఫిన్ సెంటర్ వద్ద ప్రభుత్వ వాహనాలు బారులు తీరి అధికారులు పెద్ద సంఖ్యలో హడావుడి చేస్తుండటంతో అసలు అక్కడ ఏం జరుగుతుందోనని తెలుసుకునే క్రమంలో చుట్టుపక్కల వారందరూ అక్కడకు చేరుకోవడంతో అధికారులు మరింత రెచ్చిపోయారు.



## పేదలకు చేయూత

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** మేము సైతం యువసేన ఫౌండేషన్, కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో భాసెట్టి అశ్విన్ కుమార్ జ్ఞాపకార్థం గురువారం కూలీ పనిచేసు కునే వారికి, వారి కుటుంబ సభ్యులకు అన్నప్రసాద వితరణ జరిపారు. అలాగే వేసవి సెలవులు సందర్భం గా పిల్లలకు ఆడుకోవడానికి బాల్స్ బ్యాట్ చెస్ బోర్డ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మహిళా సంఘం అధ్యక్షురాలు చకిలం స్వప్న శ్రీనివాస్ అనురూప్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలి

**బిజెపి మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**

**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ ప్రభుత్వం మొదలు పెట్టిన ఇందిరమ్మ డబులు బెడ్ రూంల పథకంలో ప్రతి ఇల్లు అర్హులకు కేటాయించాలని బిజెపి మండల ప్రధా న కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల నవాబుపేటలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో మాట్లాడారు. మండల వ్యాప్తంగా వందల సంఖ్యలో డబుల్ బెడ్ రూంలు మంజూరు అయ్యాయని, ఇళ్లను అర్హులైన వారికి వితంతువులకు, ఆడపిల్లలవున్న వాళ్ళకి, పేద వారికి, షెడ్యూలు కులాల వారికి సమ న్యాయం జరిగేలా కేటాయించాలన్నారు. మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, బూత్ అధ్యక్షులు గుళ్ళ రాజు, గుళ్ళ సంతోష్, ఎన్నం సంతోష్, గుళ్ళ వెంకటయ్య, ఇనుగాల సంపత్ రెడ్డి, మండల దళిత మోర్చ అధ్యక్షుడు సాగర్ పాల్గొన్నారు.




## స్టడీ మెటీరియల్ పంపిణీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రామడుగు మండలం వెదిరలోని అల్ఫోర్స్ హైస్కూల్ని సందర్శించి ప్రభుత్వ పాఠశాల 8, 9వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పుస్తకాలను అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత, విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అందించారు. విద్యార్థులకు 21 రోజులపాటు ఉచిత భోజన వసతితో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే చక్కటి ప్రణాళికలతో కార్యక్రమాన్ని రూపొందించినట్లు తెలుపుతూ విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. మొదటి దశలో 350 మంది విద్యార్థులో 80 మంది విద్యార్థులు ఎంపికైనరని ఆ ఎంపికైన వారికి రెండో దశ లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# ముదిరిన వివాదం

- ఆవకాయ్ తనిఖీలపై అనుమానాలు
- సంబంధం లేని ఉద్యోగులకు బాధ్యతలు
- సిబ్బందితో దురుసు ప్రవర్తన
- సీపీకి ఫిర్యాదు చేయనున్న ఫణిత

**(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)**

***జిల్లా కలెక్టర్ మహిళ...అడిషినల్ కలెక్టర్ మహిళ...మున్సిపల్ కమిషనర్ మహిళ.... అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ మహిళ... విదేశాల నుంచి తిరిగి వచ్చి సొంతంగా బిజినెస్ నడుపుతున్నదీ మహిళనే... మహిళా సాధికారత గురించి గొప్పగా ప్రచారం చేసుకుంటున్న తరుణంలో ఒక మహిళ స్వంతంగా నిర్వహిస్తున్న ఒక చిన్న హోటల్ (టిఫిన్ సెంటర్ మాత్రమే) పై ఫైవ్ స్టార్ హోటల్ పై దాడి జరిగితే కూడా పాల్గొన నంత మంది అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది మూకుమ్మడిగా దాడి చేసి రెండు గంటలు నానాభీభత్సం సృష్టించి చివరకు ఎందుకు తనిఖీ చేశారో ... పరిశీలించిందేం టీ.. పరీక్షలకు పంపించిందేమీటో కూడా తేల్చకుండా సైలెంట్ గా నిష్క్రమించారు. అంతేనా హోటల్ సిబ్బందిపై ఒక ఉద్యోగి అనుచిత పదజాలం ఉపయోగిస్తూ నెట్టివేసిన నేపథ్యంలో మున్సిపల్ యంత్రాంగం తీరుపై పోలీస్ కమిషనర్ కు టిఫిన్ సెంటర్ యజమానురాలు మునిపల్లి ఫణీత ఫిర్యాదు చేసేందుకు సిద్ధమైన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది.***

నగరంలో చురుకైన సామాజిక కార్యకర్తగా మునిపల్లి ఫణీతకి మంచి పేరున్నది. కరోనా సమయంలో ఆమె అందించిన సేవలు ప్రశంసలందుకున్నాయి. అనేక అవార్డులు కూడా అందుకున్నారు. ఒకవైపు వ్యాపారం.. మరోవైపు సామాజిక సేవా కార్యక్రమాల్లో నిత్యం పాల్గొనే ఫణిత నగరంలోని భగత్ నగర్ చౌరస్తా వద్ద అవకాయ్ టిఫిన్ సెంటర్ పేరిట హోటల్ నిర్వహిస్తున్నారు. ఈ టిఫిన్ సెంటర్ పై గతంలోనే రెండుసార్లు మున్సిపల్ యంత్రాంగం దాడులు నిర్వహించి ఆక్రమణలకు పాల్పడ్డారంటూ ఆరోపణలు చేసింది. వివాదం సద్దుమణగక ముందే వారం క్రితం అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సువార్త ఆధ్వర్యంలో నాలుగు వాహనాల్లో 20కి పైగా అధికారులు, సిబ్బంది ఆవకాయ్ టిఫిన్ సెంటర్ ముందు ప్రత్యక్షమయ్యారు. కిచెన్ కూడా లేని ఆ టిఫిన్ సెంటర్ వద్ద కేవలం అమ్మకాలు మాత్రమే జరుగుతాయి. అయినా కూడా మున్సిపల్ యంత్రాంగం లోపల నానా హంగామా సృష్టించారు. బయటకు లోపలకు తిరుగుతూ నానా హడావుడి .. హల్చల్ వాతావరణం కనబరిచారు. అదేంటీ.. ఇదేంటీ.. ఇలా ఎందుకు ఉన్నది.. అలా ఉండకూడదు కదా..అంటూ ఒకింత గందరగోళమే సృష్టించారు. మెయిన్ చౌరస్తా వద్ద ఒక చిన్న టిఫిన్ సెంటర్ వద్ద ప్రభుత్వ వాహనాలు బారులు తీరి అధికారులు పెద్ద సంఖ్యలో హడావుడి చేస్తుండటంతో అసలు అక్కడ ఏం జరుగుతుందోనని తెలుసుకునే క్రమంలో చుట్టుపక్కల వారందరూ అక్కడకు చేరుకోవడంతో అధికారులు మరింత రెచ్చిపో యారు. సుమారు రెండు గంటల పాటు 20 మంది యంత్రాంగం కేవలం 400 చదరపు గజాలు కూడా లేని చిన్న స్థలంలో శల్య పరీక్షలు చేసి .. భీభత్సం సృష్టించి వెనుదిరిగారు. అదే సమయంలో హోటల్ సిబ్బందిలో ఒక మహిళను మున్సిపల్ సిబ్బంది ఒకరు నెట్టివేస్తూ పరుషపదజాలం కూడా ఉపయోగించడం అక్కడు న్న అందరినీ షాక్ కు గురి చేసింది. అసలు ఆ



టిఫిన్ సెంటర్ లో ఏం దొరకకున్నా యంత్రాం గం ఎందుకు అక్కడ అంతసేపు తనిఖీలు జరుపు తున్నదన్నది ఎవరికీ అంతు చిక్కకుండాపోయిం ది. తీరా తనిఖీలు పూర్తయ్యాక ఎటువంటి సమాచారం ఇవ్వకుండా.. కనీసం తనిఖీల్లో ఏం లభించలేదనే విషయాన్ని కూడా తేల్చకుండా యంత్రాంగం వెనుదిరిగింది. దీంతో అసలు మున్సిపల్ యంత్రాంగం అక్కడకు ఎందుకు వచ్చింది... ఎవరైనా ఫిర్యాదు చేశారా.. కావాలనే తనిఖీలు జరిపారా... ఫుడ్ ఇన్ స్పెక్టర్ జరపాల్సిన తనిఖీలను మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎందుకు జరపాల్సి వచ్చిందన్న ప్రశ్నలు వెల్లువెత్తాయి.

**కక్ష సాధింపా...?**

గతంలో జ్యోతినగర్ లో ఆవకాయ్ టిఫిన్ సెంటర్ ను ప్రారంభించగా.. మంచి స్పందన లభించింది. రుచి, శుచికరమైన ఆహార పదార్థాలు లభిస్తాయనే టాక్ కూడా వచ్చింది. ఆన్ లైన్ లోనూ అందుబాటులో ఉండటంతో గిరాకీ కూడా పెరిగింది. ఈ క్రమంలో భగత్ నగర్ లో మరో బ్రాంచీని కూడా ప్రారంభించారు. మంచి సెంటర్ కావడం.. రుచి, శుచి పాటిస్తుండటంతో ఇక్కడ కూడా వ్యాపారం జోరుగా సాగింది. ఏం జరిగిందో ఏమో కాని గడిచిన మూడు మాసాలుగా ఫణిత మున్సిపల్ యంత్రాంగం నుంచి తీవ్ర వేధింపులను ఎదుర్కొనవల్సి వచ్చింది. ఎలుకల బెడద నుంచి కాపాడుకునేందుకు డ్రైనేజీపై చిన్నగా సిమెంట్ పని చేయిస్తే కూడా అదేదో మహా దురాక్రమణలా భావించిన మున్సిపల్ టౌన్ ప్లానింగ్ యంత్రాంగం వాహనాల్లో వాలి మరీ బెదిరించి ఆక్రమణలకు పాల్పడుతున్నారంటూ కూల్చివేశారు. ఒకటికి రెండుసార్లు ఇలా జరగడంతో మునిపల్లి ఫణిత కూడా ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే గంగుల కమలాకర్ దృష్టికి తీసుకువెళ్ళారని తెలుస్తోంది.

**గతానికి భిన్నంగా..**

ఈసారి 20 మంది యంత్రాంగం హోటల్ పై దాడి చేయడం వెనుక వ్యాపారాన్ని దెబ్బతీయడా నికేనని ఫణిత అనుమానిస్తున్నారు. టిఫిన్ సెంట ర్ నిర్వహణకు అవసరమైన కిచెన్ కూడా అక్కడ లేకపోయినా కూడా ఏం తనిఖీలు చేయకుండానే భీభత్సం సృష్టించడం వెనుక బలమైన కారణం ఉండి ఉంటుందని ఆమె అనుమానిస్తున్నారు.

**నేడో, రేపో సీపీకి ఫిర్యాదు**

టిఫిన్ సెంటర్ లో పని చేస్తున్న ఒక ఎస్ టీ మహిళను నెట్టివేసి అనుచితంగా దూషించడం సీసీ కెమెరాల్లో స్పష్టంగా రికార్డయిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు ఫణిత సన్నాహాలు చేస్తున్నారు. పోలీస్ కమిషనర్ ప్రస్తుతం సెలవుల్లో ఉన్నందున ఆయన విధుల్లో చేరిన వెంటనే నేరుగా సీపీని కలిసి పరిస్థితిని వివరించిన తర్వాతనే ఫిర్యాదు చేయాలని యోచిస్తున్నారు.



### తల్లి లాంటిదాన్ని..

### మాట మార్చిన అసిస్టెంట్ కమిషనర్

పోలీసు కేసు విషయం గురించి ఆ నోటా ఈ నోటా తెలుసుకున్న అసిస్టెంట్ కమిషనర్ సువార్త షాక్ కు గురయ్యారు. ఏదో చేయాలని చూస్తే మరేదో అయ్యేట్టు ఉందని కలవరానికి గురైన సువార్త ఫణితకు ఫోన్ చేసి రాయబారం నెరిపే ప్రయత్నం చేశారు. తనిఖీలు జరిపే సమయంలో చులకనభావంతో మాట్లా డిన ఆ అధికారి ఇప్పుడు ఒక్కసారిగా మాతృప్రేమను కురిపించేందుకు కూడా సిద్ధమయ్యారు. తాను తల్లి లాంటిదానిని అని.. ఏదైనా ఉంటే తన దృష్టికి తీసుకువస్తే తానే చర్యలు తీసుకుంటానంటూ ఫణితకు నచ్చజెప్పే రీతిలో మాట్లాడిన మాటలు ఇప్పుడు నగరంలో వైరల్ గా మారాయి. సువార్త కాల్ రికార్డింగ్ ను ఫణిత తన వాట్సప్ స్టేటస్ లో పెట్టడంతో ఇప్పుడు అసిస్టెంట్ కమిషనర్ సువార్త వ్యవహార శైలి చర్చనీయాంశంగా మారింది. అయితే తన టిఫిన్ సెంటర్ పై జరిగిన దాడి వెనుక కారణమేమిటో తెలియకుండా విడిచిపెట్టేది లేదని ఫణిత భీష్మించుకోవడంతో ఈ వ్యవహారం ఇప్పుడు మున్సిపల్ వర్గాల్లో కలకలం రేపుతోంది. మున్సిపల్ కార్యాలయంలో విధులను సక్రమంగా నిర్వర్తించక అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న అసిస్టెంట్ కమిషనర్ ఇంత హంగామా సృష్టించడం వెనుక బలమైన కారణం ఉండి ఉంటుందన్న దానిపై చర్చ జరుగుతోంది.

# భూభారతి చట్టంతో భూ సమస్యలు పరిష్కారం

- రైతులకు ఉచిత న్యాయ సేవలు
- ఆధార్ తరహాలో భూకమతాలకు భూదార్ సంఖ్య కేటాయింపు
- ఏటా భూ రికార్డుల ఆధునీకరణ
- అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంతో గడువులోగా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. గురువారం మానకొండూర్ లోని కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్, శంకరపట్నంలోని వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సదస్సులకు కలెక్టర్ హాజరై చట్టంతో కలిగే ప్రయోజనాలు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మండలంలో భూభారతి చట్టంపై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. గతంలో ధరణి చట్టంతో చిన్న సమస్య పరిష్కారం కోసమైనా సివిల్ కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇబ్బంది పడే వారన్నారు. కానీ భూభారతి చట్టంలో రెండంచెల అప్పీలు వ్యవస్థ తీసుకొచ్చారని దీంతో చాలావరకు భూ సమస్యలు తహసీల్దార్, ఆర్డీఓ స్థాయిలోనే పరిష్కారం అవుతాయని వివరించారు. నూతన చట్టంలో తప్పుల సవరణకు అవకాశం ఉంటుందని.. పేదలకు ఉచిత న్యాయ సేవలు కూడా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. మనకు ఆధార్ తరహాలో భూ కమతాలకు భూదార్ సంఖ్య కేటాయించనున్నట్లు వివరించారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. గతంలో రికార్డులు చూసి రిజిస్ట్రేషన్లు చేసేవారని కొత్త చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో పరిశీలించి, వివరాలు తెలుసుకున్న తరువాతనే రిజిస్ట్రేషన్లు చేస్తారని అన్నారు. భవిష్యత్తులో వివాదాలకు ఆస్కారం లేకుండా పట్టాదారు పాసు పుస్తకాల్లో సమగ్ర వివరాలతో హద్దులను పేర్కొంటూ భూమి పటం (మ్యాపు) పొందుపరుస్తామని వివరించారు. భారతి చట్టం ప్రవేశం పెట్టడానికి ముందు క్షేత్రస్థాయిలో భూ సమస్యలు పరిష్కరించేందుకు తహసిల్దార్, ఆర్డీవో, అదనపు కలెక్టర్, కలెక్టర్ కు అధికారాలు ఇచ్చారన్నారు. దీంతో గతంలో కలెక్టర్ వద్ద పెండింగ్ లో దరఖాస్తుల సంఖ్య 11వేల నుంచి రెండు వేలకు తగ్గిందన్నారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ.. ధరణి పోర్టల్ కారణంగా భూ సమస్యలు పెరిగిపోయాయని అన్నారు. అప్పుడు కేవలం భూ సమస్యలను పరిష్కరించే అధికారం కలెక్టర్ కి ఉండేదన్నారు. సాదాబైనామా పెండింగ్ దరఖాస్తులపై కోర్టు స్టే విధించడం వల్ల ధరణిలో పరిష్కరించేందుకు అవకాశం లేకపోయిందని.. ప్రస్తుత ఈ కొత్త చట్టంలో పెండింగ్ దరఖాస్తులను పరిశీలించి పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతుల నుంచి సలహాలు సూచనలు స్వీకరించారు. అంతకుముందు కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో మృతిచెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, నాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## శతచండీ మహాయాగం



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయ అష్టమ వార్షికోత్సవం. శతచండీ మహాయాగం ఈనెల 28 నుండి మే 2వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్ తెలిపారు. ఆలయ ధర్మాధికారి పురాణం మహేశ్వర శర్మ ప్రత్యేక్ష పర్యవేక్షణలో 28 సోమవారం ఉదయం 8గంటలకు గోపూజ, గురువందనం, గణేష్‌పూజ, పుణ్యాహవాచనం, ఋత్విగ్వరణం, యాగశాల ప్రవేశం. గణేశ సహస్రమోదక హవనం. 29న ఉదయం 8గంటల నుండి చండీపారాయ ణం. శ్రీ సూక్త, సౌర యాగములు, 30న ఆలయ అష్టమ వారికోత్సవం సందర్భంగా ఉదయం 7గంటలకు అమ్మవారికి అభిషేకం. జగత్ప్రసూతికాలంకార దర్శనం.( అమ్మవారికి పసుపుతో అలంకరణ). మధ్యాహ్నం 12గంటలకు శతచండీ పూర్ణాహుతి. అమ్మవారికి విశేష హారతులు, మే 1న ఉదయం 8 గంటల నుండి సుందరేశుల స్వామికి శతరుద్రాభిషేకం, రాత్రి 8గంటలకు దుర్గాభవానీ సుందరేశ్వరుల ఎదురుకోలు. 2న జగద్గురు శంకరాచార్య జయంతి పురస్కరించుకుని ఉదయం 8గంటలకు శంకరులకు విశేష అభిషేకం, విశేష హారతి. ఉదయం 11 గంటలకు దుర్గాభవానీ సుందరేశుల కళ్యాణం జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.



## ఉగ్ర దాడులకు నిరసనగా న్యాయవాదుల ర్యాలీ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్మూకాశ్మీర్‌లోని పహాల్గంలో ఇటీవల ఉగ్రవాదులు చేసిన హింసాత్మక దాడిని నిరసిస్తూ, కరీంనగర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు గురువారం ర్యాలీ నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజ్ నేతృత్వంలో న్యాయవాదులు విధులను బహిష్కరించి నల్ల బ్యాడ్జీలు ధరించి జిల్లా కోర్టు నుంచి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు నినాదాలతో ర్యాలీగా వెళ్లారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన ఈ దాడి దేశ ప్రతిష్టను దిగజార్చే చర్యగా ఉందని, భిన్నత్వంలో ఏకత్వంతో జీవించే భారతీయ ప్రజల మధ్య సామరస్యాన్ని దెబ్బతీసే ప్రయత్నమని వ్యాఖ్యానించారు. ఉగ్రవాదంపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్, సభ్యులు బాస సత్యనారాయణ, కొరివి వేణుగోపాల్, పాక సజన్ కుమార్, కుసుంబ కృష్ణ రావు, కోమల ఆంజనేయులు, కల్లెపెల్లి లక్ష్మయ్య, చిలువేరు విక్రమ్, హర్జిత్ సింగ్, గోపాల్ రెడ్డి, ప్రభాకర్, రాజేశ్వర్ రావు, బేతి మహేందర్ రెడ్డి, శ్రావణ్, జి.శ్రీనివాస్, కిరణ్ కుమార్, రమేశ్, గణేశ్, గంగాధర్, నరసింహారెడ్డి, శ్రీనివాస్‌తోపాటు జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో ప్రతిభ మాటూరి హాస్య రూప

**హుస్నాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుస్నాబాద్ పట్టణానికి చెందిన మాటూరి హాస్య రూపఇంటర్ రెండవ సంవత్సర%శీ% లో పరీక్షలలో అత్యం త ప్రతిభ కనబ ర్చినది. కరీంనగర్ ఆల్ ఫోర్స్ జూనియర్ కా లేజీలో ఎంపీసీ రెండవ సంవత్సరం చదు వుతున్న హాస్య రూప ఇం టర్ ఫలితాల్లో 1000, మార్కుల కు 973 మా ర్కులు సాధించింది. నిరుపేద కుటుంబా నికి చెందిన మాటూరి గోపి శైలజ దంప తులకు కుమారుడు కుమార్తె. ఈ సం దర్బంగా తల్లిదం డ్రులు మాట్లాడుతూ హాస్య రూప చిన్నప్పటి నుండి చదువులో ప్రతిభ కన పరుస్తూ ఉంది మాకు చాలా సంతో షంగా ఉందన్నారు. హాస్య రూప మాట్లాడుతూ ఐపీఎస్ సాదించ డమే నాలక్ష్యం అన్నారు.



## ఆక్టింగ్ స్కిల్ డెవలప్మెంట్ క్లాస్సేస్ ప్రారంభం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వేసవి సెలవుల సందర్భంగా మాస్క్ ఫిల్మ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నేటి నుండి శిక్షణ తరగతులు ప్రారంభమవుతున్నాయని ఇన్స్టిట్యూట్ చైర్మన్, ఆక్టింగ్ ఇన్స్ట్రక్టర్ అనసూరి భూనాథ చారి ప్రకటనలో తెలిపాడు. జూన్ 5 వ తేదీ వరకు బ్యాచ్‌ల వారిగా నిర్వహించే ఈ శిక్షణలో ఆక్టింగ్ మెళుకువలు నేర్పిస్తామని, అవి వాయిస్ మాడ్యులేషన్, బాడీలాంగ్వేజ్, నవరసాలు, ఇంప్రోవైజేషన్, మోనో ఆక్షన్ మరెన్నో మెళకువలు నేర్పించబడతాయి. ఇవి నేర్చుకోవటం వలన కెమెరా, స్టేజి ఫియర్ పోతుందని.ఆసక్తి ఉన్న పిల్లలకు, పెద్దలకు పట్టణ స్వర్ణకార సంఘ భవనం లో శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. శిక్షణ అనంతరం ప్రతిభా ప్రధర్శన, ప్రశంసాపత్రాల అందజేయటంతో క్యాంపు ముగుస్తుందని పేర్కొన్నారు. వివరాలకు 8801565909 నెంబర్‌ను సంప్రదించాలని కోరాడు.



## విద్యార్థుల్లో పర్యావరణ స్పృహ పెంపొందించాలి

### ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** సామాజిక బాధ్యతగా పాఠశాల స్థాయి నుండే పర్యావరణ పరిరక్షణ పట్లప్రతి విద్యార్థిలో సామాజిక స్పృహ రగిలించాలని పాఠశాల విద్యాశాఖ సంయుక్త సంచాలకులు సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం రుద్రవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థుల తల్లిదండ్రులు- ఉపాధ్యాయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆకస్మికంగా విచ్చేసిన ఆర్జేడి సమావేశ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా 'ఎకో క్లబ్స్ ఫర్ మిషన్ లైఫ్' కార్యక్రమాల్లో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉత్సాహంగా భాగస్వాములు కావడం సంతోషాదాయకమన్నారు. పచ్చదనం పెంపొందిస్తూ పర్యావరణ పరిరక్షణ ధ్యేయంగా ప్రతి మొక్కకు జియో ట్యాగ్ తో క్యూ ఆర్ కోడ్ ను జనరేట్ చేయడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మంచి పౌష్టికాహారంతో ఆరోగ్యకర జీవనశైలిని అలవర్చుకుంటూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి స్వదేశ్ కుమార్, మండల విద్యాశాఖ అధికారి బానాజీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ లావణ్య, భారతి ఫౌండేషన్ బాధ్యురాలు దీక్ష, ఉపాధ్యాయులు వై.మాధవి, కే.తిరుపతి, ఏ.ఝాన్సీ, రాణి, సి.శ్రీనివాస్, ఎస్.శశి, లక్ష్మి, కే.పద్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## నా గురించి పుస్తకావిష్కరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కవిగా, సంపాదకులుగా, విమర్శకులుగా సాహిత్యంలో చేసిన కృషిని, ప్రచురించిన పుస్తకాలు, సామాజిక సేవలను అక్షరబద్ధం చేసిన "నా గురించి" పుస్తకం ఇతరులకు ప్రేరణగా నిలుస్తుందని సీనియర్ న్యాయవాది,కవి, పొట్టిశ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయం కీర్తి పురస్కార గ్రహీత గులాబీల మల్లారెడ్డి అన్నారు.ఏప్రిల్ 24,గురువారం రోజున తమ కార్యాలయంలో వైరాగ్యం ప్రభాకర్ రచించిన "నా గురించి" పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ ద్వారా 112 పుస్తకాలను ప్రచురించి, ఎంతో మంది కవులను సాహిత్య రంగానికి పరిచయం చేసిన ఘనత ప్రభాకర్ దని అన్నారు.స్వయంగా 12 పుస్తకాలను రచించిన ప్రభాకర్ ను ఈ సందర్భంగా ప్రశంసించారు. కార్యక్రమంలో ప్రముఖ పద్య కవి బొద్దుల లక్ష్మయ్య, కవులు బొమ్మకంటి కిషన్, పెద్ది సత్యనారాయణ రాజు, ప్రముఖ గాయకులు మహేందర్ రాజు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ సభ పోస్టర్ ఆవిష్కరణ

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభ పోస్టర్ బి ఆర్ ఎస్ వి జిల్లా నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి ఆధ్వర్యంలో ముద్రించిన గోడ ప్రతులను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు గురువారం ఎల్కతుర్తి లో విడుదల చేశారు ఈ సందర్భంగా సతీష్ బాబు మాట్లాడుతూ %దీ=ా% పార్టీ 24 వసంతాలు పూర్తి చేసుకొని 25వ వసంతంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గం బహిరంగ సభకు ఆతిథ్యం ఇవ్వడం సంతోషకరమని , ఈ బహిరంగ సభ తెలంగాణ దశ దిశను మారుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హుస్నాబాద్ నియోజక వర్గ ప్రజలు , బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వేలాదిగా తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా నాయకులు బద్దం ప్రవీణ్ రెడ్డి, కిమ్స్ విద్యాసంస్థల అధినేత రవీందర్ రావు, మహిపాల్ రెడ్డి, సాయి, లక్ష్మణ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్‌తో పేద ముస్లిం సమాజానికి ఎంతో మేలు

**బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి**



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** వక్ఫ్ నిబంధనలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని మెరుగుపరచడానికి, పేద మధ్యతరగతి ముస్లింల ప్రయోజనాలు, సంక్షేమం అభివృద్ధి కోసం మోడీ ప్రభుత్వం వక్ఫ్ పై సవరణ లు చేపట్టిందని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన గురువారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయంలో వక్ఫ్ చట్ట సవరణ -2025 జన జాగరణ అభియాన్ కరీంనగర్ జిల్లా కార్యశాల ప్రోగ్రాం జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా వక్తగా హాజరైన బిజెపి ఆయన మాట్లాడుతూ వక్ఫ్ అనేది ఇస్లామిక్ చట్ట ప్రకారం ఇవ్వబడిన తిరిగి ఇవ్వలేని దాతృత్వ నిధి అన్నారు. భారతదేశంలో 1996 నుండి వక్ఫ్ చట్టం అమల్లోకి వచ్చిందని తెలిపారు. 2018 కేంద్రీయ వక్ఫ్ పరిషత్ నివేదిక ప్రకారం భారత్లో 10 లక్షల కోట్లకు పైగా అంచనా విలువ కలిగిన ఎనిమిది లక్షల ఎకరాలకు పైగా వక్ఫ్ కు ఆస్తులు ఉన్నాయని తెలిపారు. అయితే వక్ఫ్ యొక్క పాలన వ్యవస్థ బలహీనంగా ఉండి , బోర్డులో ఎవరు ఎవరికి జవాబు దారి గా ఉండదం లేదని , ఆ కారణం చేతనే మోడీ ప్రభుత్వం వక్ఫ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి వీలుగా వక్ఫ్(సవరణ) చట్టం-2025ను ప్రవేశపెట్టిందన్నారు. ప్రధానంగా వక్ఫ్ పెద్ద మొత్తంలో ఆస్తులు కలిగి ఉన్న ముస్లిం సమాజ ప్రయోజనాలు ,సంక్షేమం అభివృద్ధి కోసం వక్ఫ్ పనిచేసిన దాఖలాలు ఏమీ లేవని, ముస్లిం సమాజాన్ని దోచుకుందని ఆరోపించారు. ముస్లిం ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటుచేసిన వక్ఫ్ భారత్లో అన్నింటికన్నా పెద్ద స్కామ్ గా తయారైందన్నారు. లక్షల కోట్ల ఆస్తులు కలిగి ఉన్న వక్ఫ్ ముస్లిం సమాజ సంక్షేమ, అభివృద్ధి కోసం ఏనాడు ఆలోచన చేయలేదన్నారు. ప్రస్తుతం 70 శాతం వక్ఫ్ ఆస్తులు ఆక్రమణలకు గురయ్యాయని, మిగిలిన ఆస్తులు ,మాల్స్, హోటల్లు, పరిశ్రమలకు నామమాత్రపు లీజుకు కట్టబెట్టారన్నారు. గత వక్ఫ్ బోర్డులో ఉన్న లోపాలను సరి చేస్తూ మోడీ ప్రభుత్వం చట్టంలో సవరణలు చేపట్టిందన్నారు. అయితే ఇన్నాళ్లు వక్ఫ్ ఆస్తులను దోచుకున్నోళ్లకు, సొమ్మును అనుభవించిన కొంతమందికి సవరణ చట్టం మింగుడు పడడం లేదని తెలిపారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగా డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ముస్లింల ప్రయోజనాలు సంక్షేమం అభివృద్ధి కోసం ఏనాడూ ఆలోచన చేయని ఓవైసీ , నేడు వక్ఫ్ సవరణ చట్టంపై అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఓవైసీ ముస్లిం సమాజాన్ని పక్కదారి పట్టించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు.




## పహల్గాం ఘటనపై సమగ్ర దర్యాప్తు జరపాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జమ్ము కాశ్మీర్ పర్యాటక ప్రాంతంలో కుటుంబ సభ్యులతో ఆనందంగా గడుపుతున్న పర్యాటకులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది పర్యాటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదుల దుశ్చర్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కురి వాసుదేవరెడ్డి అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిఘా వైఫల్యం వల్లే కాశ్మీర్లో ఉగ్రవాద దాడి జరిగిందని, అమాయక ప్రజల ప్రాణం కోల్పోయారని అన్నారు. కాశ్మీర్లో జరిగిన ఉగ్రదాడిని నిరసిస్తూ మరణించిన వారికి కొవ్వొత్తులతో నివాళులర్పిస్తూ సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం తెలంగాణచౌరస్తా పైలాన్ చుట్టూ క్యాండిల్ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పర్యాటకుల ప్రాణాలకు రక్షణ కల్పించాల్సి ఉండేదన్నారు. ఉగ్రదాడికి కేంద్రం పూర్తిగా బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గిట్ల ముకుందరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు యు శ్రీనివాస్, ఎడ్ల రమేష్, జి.రాజేశం, డి నరేష్ పటేల్, జిల్లా నాయకుడు జి తిరుపతి నాయక్, గజ్జల శ్రీకాంత్, వడ్ల రాజు, రాయి కంటి శ్రీనివాస్, తిప్పారపు సురేష్, పుల్లెల మల్లయ్య,కనకరాజు, విద్యాసాగర్, రవీందర్, సదానంద చారి, ఖందే రాజు,శ్రీనివాస్, రోహిత్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## 42వ సారి రక్తదానం

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అపోలో ప్రైవేటు వైద్యశాలలో గన్నేరువరకి చెందిన ఓ పేషెంట్అత్యంత గోర ఆక్సిడెంట్ అయ్యి సర్జరీ కొరకు అత్యవసరంగా ఏ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కావలసిన రక్తం కరీంనగర్ జిల్లాలో లభించకపోవడంతో వారి కుటుంబ సభ్యులు డాక్టర్ సలహా మేరకు మెగా శాశ్వత రక్త దాత గాలిపెల్లి కుమార్ ను సంప్రదించడంతో కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన స్కూల్ టీచర్ మెగా సీనియర్ అభిమాని తాటిపల్లి జనార్దన్ స్వామి కితెలియజేయడంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించి 42 వ సారి రక్తనిధి కేంద్రంలో ఏ నెగిటివ్ రక్తదానం చేసి ప్రాణదాతగా నిలవడం జరిగింది అన్నారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ ఏ నెగిటివ్ రక్తం దొరకడం చాలా ఇబ్బందితో కూడుకున్న పని అని 10000 మందిలో 500 మందిలో మాత్రమే ఏ నెగిటివ్ రక్తం ఉంటుందన్నారు. రక్తదానం చేసిన జనార్దన్ స్వామిని వెలుపుల వెంకటేశ్, తాటిపల్లి ప్రభు, చొక్కరపు చంద్రం మిడిదొడ్డి కపిల్ మాధవ అభినందించారు.

## పహల్గాం మృతులకు క్యాండిల్ మార్చ్

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ పట్టణ శ్రీ సీతారామాంజనేయ దేవాలయ భజన మండలి ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాం లో జరిగిన హిందువుల ధారుణ హత్యను ఖండిస్తూ , కాల్పుల్లో మృత్యు వాత పడ్డవారికి ,సంతాపాన్ని తెలియజేస్తూ క్యాండిల్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భజన మండలి సభ్యులు మాట్లాడుతూ మతం పేరుతో అమాయక హిందువులను కిరాతకంగా కాల్చి చంపడం ఏమాత్రం తగదన్నారు. ఇలాంటివి దారుణాలు ఇకపై జరగకుండా ప్రభుత్వము కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మృతులకి రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళిని అర్పించారు. ఈ కార్యక్రమంలో తడిగొప్పుల శంకరయ్య, మంచికట్ల కిషోర్, రెడ్డవేణి రాజు, వేణు, శ్రీమాన్, నారాయణ రెడ్డి, అనిత, ప్రియ, జయశ్రీ, అంజలి, మహిళలు పాల్గొన్నారు.



# జూన్ 2 నుంచి భూభారతి అమలు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** జూన్ 2 నుండి క్షేత్ర స్థాయిలో భూ భారతి అమలవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం పోతారం (ఎస్)లోని శుభం గార్డెన్ లో కొత్త ఆర్ఓఆర్ చట్టం భూ భారతి పై రైతులకు అవగాహన సదస్సులో మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ధరణి వచ్చిన తరువాత భూముల పంచాయితీ పెరిగిందన్నారు. భూ భారతి చట్టం ద్వారా భూమి ఎవరిదో సమగ్ర వివరాలతో భూ భారతి చట్టం తెచ్చామన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం కోర్టుల వరకు పోవాల్సిన అవసరం లేదని ఎమ్మార్వో ,ఆర్డీవో ,కలెక్టర్ ల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ధరణి ద్వారా 30-40 లక్షల సమస్యల పై అప్లికేషన్లు వచ్చాయనీ, భూ భారతి ద్వారానే ప్రతి భూమి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రభుత్వ భూములు ఎవరు కబ్జా చేసిన కలెక్టర్ దృష్టికి తీసుకురావాలని, ఎవరు కబ్జా చేసిన రాజకీయాలకు అతీతంగా వాటిని కాపాడుతామన్నారు. ప్రభుత్వం అన్ని రకాలుగా ఆలోచన చేసి భూభారతి చట్టం తెచ్చిందన్నారు.




# దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకే ఉగ్రదాడి

**బిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు,**
**యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్**

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకే పాకిస్తాన్ ఇస్లాం మత చాందసవాద ఉగ్రవాదులు మరణ హెూమం సృష్టించారని బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బిఎస్ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ అన్నారు. జమ్ము కాశ్మీర్ లోని అనంతనాగ్ జిల్లాలో పహల్గాం ప్రాంతం లోని బైసరీస్ వ్యాలీలో పాకిస్తాన్ ప్రేరేపిత ఇస్లాం మత చాందస ఉగ్రవాదులు భారత యాత్రికుల పైన జరిపిన మారణ హెూమాన్ని ఒక ప్రకటనలో ఖండించారు. మతం పేరుతో మారణ హెూమం సృష్టించాలనుకోవడం మూర్ఖత్వమని, ఉగ్రవాద అరాచకాలకు మతం ప్రామాణికమైందని అన్నారు. ఉగ్రవాదులు తమ ఉనికిని చాటుకోవడానికి కాశ్మీర్ లో రక్తపాతం సృష్టించి భారతదేశంను అస్థిరపరిచేందుకు చేసిన ప్రయత్నం సఫలం కాదన్నారు. ఉగ్రవాదుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సంతాపాన్ని, గాయపడిన వారికి సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు. కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా సోదర భావంతో కలిసిమెలిసి జీవిస్తున్న మన భారతదేశంలో మతం పేరుతో ఉగ్ర మూకలు మారణ హెూమం సృష్టించాలనుకోవడం అవివేకమన్నారు. ఉగ్రవాదులు దొంగ దెబ్బలాంటి దాడులతో భారతీయుల ఆత్మస్థైర్యాన్ని దేబ్బ తీయలేరని, భారతదేశం ఎవరికి తలవంచదని, ధైర్యంగా నిలుస్తుందన్నారు. భారతీయులుగా, న్యాయవాదులుగా మన దేశ జాతీయ సమైక్యతకు, సమగ్రతకు భంగం వాటిల్లకుండా కీలకపాత్ర పోషించవలసిన అవసరం ఉందన్నారు.






